# భారీ మెజార్టీతో గెలుస్తా

మూడోసారి ముఖ్యమంత్రి
కేసీఆర్ ఖాయం

- నా గెలుపు కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు
- చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్

హనుమకొండ, డిసెంబర్ 1 : ముఖ్యమంత్రి కేసీఆర్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో ఐదోసారి భారీ మెజార్టీతో గెలువబోతున్నానని వరంగల్ పశ్చిమ అభ్యర్థి, చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం సాయంత్రం హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో నగర మేయర్ గుండు సుధారాణితో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పశ్చిమ నియోజకవర్గంలో మొత్తం 2,86,688 మంది ఓటర్లు ఉండగా 1,62,236 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో 59.71 శాతం ఓట్లు నమోదు కాగా ఈసారి కొంతమేరకు తగ్గి 56.59 శాతం ఓట్లు నమోదు అయ్యాయన్నారు. ఇందులో ఎక్కువ శాతం మహిళలు, యువతీ, యువకులు, పెద్ద ఎత్తున ఓటింగ్‌లో పాల్గొన్నారని తెలిపారు. తన కోసం కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు కంటికిరెప్పలా కాపాడుకుంటానని అన్నారు. అందరి సహకారంతో క్షేత్రస్థాయిలో జరుగుతున్న సమాచారం అందించి, తన గెలుపు కోసం కృషి చేసిన చైర్మన్లు, జిల్లా, రాష్ట్ర నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, గులాబీ శ్రేణులు, పార్టీకి అనుబంధంగా ఉండే సంఘాలు, మీ టీంకు, మీడియా మిత్రులకు, ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా దాస్యం వినయ్‌భాస్కర్ ధన్యవాదాలు తెలిపారు. సీఎం కేసీఆర్ అమలుచేస్తున్న సంక్షేమ ఫలాలే తన గెలుపునకు కారణం అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తానని తెలిపారు. రాష్ట్రంలో మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ అవుతున్నారని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 66 నుంచి 69 సీట్లు గెలువడం ఖాయం అని పేర్కొన్నారు. గతంలో కంటే ఎక్కువ మెజార్టీతో గెలవబోతున్నానని అన్నారు. తన గెలుపుతో మరింత బాధ్యత పెరిగి బాధ్యతాయుతంగా మరిన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాలు, మరిన్ని పనులు చేస్తానని అన్నారు. గతంలో చేపట్టిన కార్యక్రమాలను సైతం రాబోవు రోజుల్లో కొనసాగిస్తానని హామీ ఇచ్చారు. అలాగే నగర అభివృద్ధికి, ప్రజలకు అవసరమయ్యే సౌకర్యాల కల్పనకు కృషిచేస్తానని అన్నారు. సమావేశంలో రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, కుడా చైర్మన్ సుందర్‌రాజు యాదవ్, కూడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ జనార్దన్ గౌడ్, కార్పొరేటర్లు బోయినపల్లి రంజిత్‌రావు, సోదా కిరణ్, బీఆర్ఎస్ నాయులు నలబోల సతీశ్, ఏనుగు రాంప్రసాద్, జానకీరాములు, పులి రజినీకాంత్, వీరేందర్, సుగుణాకర్‌రెడ్డి, వీరగంటి రవీందర్, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.


స్టేషన్‌ఘన్‌పూర్‌లోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో మాట్లాడుతున్న కడియం శ్రీహరి

- 1957నుంచి ఇదే రిపీట్.. ఇక్కడ బీఆర్‌ఎస్ విజయం ఖాయం
- బీఆర్‌ఎస్ శ్రేణులు శక్తికి మించి పనిచేశారు
- వారిని కంటికిరెప్పలా కాపాడుకుంటా : ఎమ్మెల్సీ, అభ్యర్థి కడియం శ్రీహరి

# వచ్చేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమే

మూడోసారీ కేసీఆరే ముఖ్యమంత్రి.. స్టేషన్ ఘన్‌పూర్‌లో గెలిచిన పార్టీయే రాష్ట్రంలో అధికారంలోకి వస్తది

స్టేషన్ ఘన్‌పూర్, డిసెంబర్ 1 : ఈ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీయే భారీ విజయం సాధిస్తుందని, మూడోసారి కూడా కేసీఆరే సీఎం అవుతారని స్టేషన్‌ఘన్‌పూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ కార్యాలయంలో ప్రజా ప్రతినిధులు, ముఖ్యనాయకులతో కలిసి శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో విజయం సాధించిన పార్టీయే రాష్ట్రం అధికారం చేపడుతుందని, 1957 నుంచి ఇలాగే జరుగుతోందని చెప్పారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో బీఆర్‌ఎస్ విజయం ఖాయమని, రాష్ట్రంలో కూడా బీఆర్‌ఎస్సే అధికారంలోకి వస్తుందన్నారు. ఒకవేళ హంగ్ వచ్చినా బీఆర్‌ఎస్సే ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని, ఇందులో ఎలాంటి అనుమానం అవసరం లేదని స్పష్టం చేశారు.

## ప్రతిపక్షాలు కూడా సహకరించాయి

కడియం శ్రీహరితోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్న నమ్మకంతో నియోజకవర్గంలో సీపీఎం, సీపీఐ, టీడీపీతోపాటు అక్కడక్కడా బీజేపీ వాళ్లు కూడా సానుకూలంగా స్పందించి ఈ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు పరోక్షంగా సహకరించాయని కడియం తెలిపారు. ప్రస్తుత బీఆర్‌ఎస్ శ్రేణుల తోపాటు, తనతో పాత పరిచయాలు ఉన్నవారు తన గెలుపు కోసం శక్తికి మించి కృషి చేశారని కడియం అన్నారు. వందశాతం బీఆర్‌ఎస్ గెలుస్తున్నదని, కార్యకర్తల కష్టానికి ఫలితం 3వ తేదీన చూడబోతున్నామన్నారు.

## కుటుంబ సభ్యుల్లా కాపాడుకుంటా..

ఎన్నికల్లో శక్తికి మించి పనిచేసిన వారిని తన కుటుంబసభ్యుల్లా, కంటికిరెప్పలా కాపాడుకుంటానని కడియం అన్నారు. ఎన్నికల సమయంలో తాను ఎవరి మనసునైనా నొప్పించేలా మాట్లాడి ఉంటే మనస్ఫూర్తిగా క్షమించాలని కోరారు. తాను కోపంతో అనలేదని, అందులోని ప్రేమను కూడా చూడాలని బీఆర్‌ఎస్ శ్రేణులను కోరారు. తనకు నియోజకవర్గ అభివృద్ధే ఎజెండా అని, అందరి సహకారంతో సమష్టిగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని చెప్పారు. ఇవే తన చివరి ఎన్నికలని, తన 30ఏళ్ల రాజకీయ జీవితంలో నీతి, నిజాయితీగా పనిచేశానని, ఇప్పటి వరకు కడియం శ్రీహరి నిజాయితీ పరుడు అనే పేరుందని, దాన్ని అలాగే కాపాడుకుంటానని చెప్పారు. అందరూ నీతి, నిజాయితీగా పనిచేసి సహకరించాలని కోరారు. అందరం ప్రజల మధ్య ఉంటూ, ప్రజల కోసం పనిచేద్దామని పిలుపునిచ్చారు. సమావేశంలో బీఆర్‌ఎస్ జనగామ జిల్లా అధ్యక్షుడు, జడ్పీ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి, జనగామ జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి, బుగులు వేంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ శ్రీధర్ రావు, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి, బెలిదె వెంకన్న, బూర్ల శంకర్, మండల అధ్యక్షుడు మాచర్ల గణేశ్, పెసరు రమేశ్, మునిగల రాజు, రైతుబంధు సమితి సభ్యుడు రాంబాబు, పీఏసీఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు, సర్పంచ్‌లు నగరబోయిన మణెమ్మ యాదిగిరి, ఎర్రబెల్లి శరత్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందర్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ తోట సత్యం, ఎంపీటీసీ రజాక్ యాదవ్, గుర్రం రాజు, నెలమంచి శైలజా అజయ్ రెడ్డి, కనకం స్వరూపా గణేశ్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు చేపూరి వినోద్, మాజీ ఎంపీటీసీలు గోనెల ఉపేందర్, గుర్రం ఫాతి కుమార్, తిరుమలనాథ దేవస్థానం చైర్మన్ కుంభం కుమార్, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు గట్టు రమేశ్, అంబటి కిషన్ రాజు, కనకం రమేశ్, పల్లె రవిగౌడ్, మంద రాజు, పొగాకు సోమయ్య, బొల్లు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కౌంటింగ్‌కు కట్టుదిట్టం



వరంగల్ ఎనుమాముల మార్కెట్‌లో రిసెప్షన్ కౌంటర్ కోసం ముమ్మరంగా సాగుతున్న ఏర్పాట్లు

## స్ట్రాంగ్‌రూముల్లో ఈవీఎంలు, వీవీప్యాట్స్ భద్రం

### పర్యవేక్షించిన జిల్లా ఎన్నికల అధికారులు.. సిబ్బందికి నేడు శిక్షణ

*అసెంబ్లీ ఎన్నికల ఓటింగ్ ప్రక్రియ ముగియగా, ఇక కౌంటింగ్‌కు సర్వం సిద్ధమవుతోంది. ఈమేరకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుంచి ఈవీఎంలు, వీవీప్యాట్లు, ఇతర సామగ్రిని ఆయా జిల్లాల పరిధిలోని స్ట్రాంగ్‌రూములకు చేరవేసి కట్టుదిట్టమైన భద్రత కల్పించారు. ఈ నెల 3న ఓట్ల లెక్కింపు నేపథ్యంలో ఉమ్మడి జిల్లాలోని 12 నియోజకవర్గాలకు సంబంధించిన ఏర్పాట్లను స్థానిక జిల్లా ఎన్నికల అధికారులు పర్యవేక్షించి సిబ్బందికి ఆదేశాలిస్తున్నారు. ఇందులో భాగంగా వరంగల్‌లోని ఎనుమాముల మార్కెట్‌లో ఎన్నికల సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నారు. ఒక్కో నియోజకవర్గానికి 14 కౌంటింగ్ టేబుళ్లతో పాటు ఒక రిటర్నింగ్ అధికారి టేబుల్ ఉంటుంది. ఒక్కో కౌంటింగ్ టేబుల్ వద్ద ఒక అబ్జర్వర్, ఒక కౌంటింగ్ సూపర్‌వైజర్, ఒక కౌంటింగ్ అసిస్టెంట్ సూపర్‌వైజర్ ఉంటారు. అలాగే ప్రతి టేబుల్ వద్ద ఒక అబ్జర్వర్, ఒక సూపర్‌వైజర్, ఒక కౌంటింగ్ అసిస్టెంటు సూపర్‌వైజర్ విధులు నిర్వహిస్తారు. ఎప్పటికపుడు సమాచారం అందించేందుకుగాను ప్రత్యేకించి మీడియా సెంటర్‌ను ఏర్పాటు చేశారు. మీడియా సెంటర్‌తో పాటు మైక్రో అబ్జర్వర్స్ వద్ద ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేస్తున్నారు. ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో వరంగల్ తూర్పు, వరంగల్ పశ్చిమ, పరకాల, వర్ధన్నపేట నియోజకవర్గాలకు సంబంధించి కౌంటింగ్ జరుగనుంది. అలాగే జనగామ శివారు పెంబర్తిలోని వీబీఐటీలో జనగామ, స్టేషన్ ఘన్‌పూర్, పాలకుర్తి సెగ్మెంట్ల ఈవీఎంలను భద్రపర్చగా అక్కడే లెక్కింపు నిర్వహించనున్నారు. భూపాలపల్లిలో అంబేద్కర్ స్టేడియంలో లెక్కింపు నిర్వహించనుండగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.*

- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, డిసెంబర్ 1



స్ట్రాంగ్‌రూం వద్ద ఏర్పాట్లను పరిశీలించి రిజిస్టర్‌లో సంతకం చేస్తున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తాపట్నాయక్


స్ట్రాంగ్‌రూంలకు సామగ్రిని తరలిస్తూ..


జనగామ శివారు పెంబర్తిలోని వీబీఐటీ వద్ద కాపలా కాస్తున్న పోలీసులు



లెక్కింపు సమయంలో అనౌన్స్‌మెంట్ కోసం ఏర్పాటు చేసిన మైకులు




భూపాలపల్లిలోని అంబేద్కర్ స్టేడియంలో కౌంటింగ్ కోసం పూర్తయిన ఏర్పాట్లు



స్ట్రాంగ్ రూం వద్ద పోలీసు అధికారులకు సూచనలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య



వరంగల్ ఎనుమాముల మార్కెట్‌లో స్ట్రాంగ్ రూం వద్ద పహారా కాస్తున్న పోలీసులు


ఎన్నికల సిబ్బందికి సూచనలిస్తున్న వరంగల్ తూర్పు ఎన్నికల అధికారి షేక్ రిజ్వాన్‌బాషా




ఎనుమాముల మార్కెట్ యార్డ్ మొదటి గేట్ కౌంటింగ్ కేంద్రాలకు వెళ్లే దారి, జాలీలతో కట్టుదిట్టంగా ఏర్పాటుచేసిన కౌంటింగ్ హాల్